జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
శనివారం 2 నవంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

# సీఎం ను కలిసిన నాయకులు



భీంగల్ నవంబర్ 1 ప్రజాజ్యోతితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాద్యుడు ముత్యాల సునిల్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ కన్నె సురేందర్ కలిశారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో మాజీ ఎంపీపీ చేరారు. బాల్కొండ నియోజకవర్గం అభివృద్ధి కి సహకరించాలని ఈ సందర్బంగా నాయకులు ముఖ్యమంత్రి ని కోరారు. నియోజకవర్గం లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి ద్రుష్టి కి తెచ్చారు. ఎన్నికల కొరకు హడావిడి గా పనులను మొదలు పెట్టి మధ్యలో నిలిపి వేసిన పనులను ప్రజల సౌకర్యం దృష్టిలో ఉంచుకుని పూర్తి చేయవలసిందిగా ఈ సందర్బంగా నాయకులు ముత్యాల సునిల్ కుమార్ కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి బాల్కొండ నియోజకవర్గం లో అభివృద్ధి కి అన్ని విధాలుగా సహకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గం అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహకారం అందజేస్తానని భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి కి ముత్యాల సునిల్ కుమార్ తో పాటు కన్నె సురేందర్ ధన్యవాదములు తెలిపారు.

## ఇందిరమ్మ కమిటీలతో ప్రజలను

# మోసం చేస్తున్న కాంగ్రెస్





- ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ఇళ్ళు పంచాలని ప్రభుత్వం చూస్తుంది - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్
- నియోజకవర్గంలో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ళ జాబితా ప్రజాక్షేత్రంలో నిర్ణయించాలి, 3500 ఇళ్ళతో పాటు కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిజమైన అర్హులైన గరిబోళ్ళకి అందించాలి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి ఇందూర్ నగరం :

కాంగ్రెస్ ప్రభుత్వం దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపడతాం అని ఇందిరమ్మ కమిటీలతో నిజమైన అర్హులైన గరిబోళ్ళని మోసం చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధ్వజమెత్తారు.గత పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణలో ముఖ్యంగా నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలో ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసి కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లకు తెర తెలిపిందని అన్నారు మార్పు కావాలని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు చూసి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్కటి కూడా దిక్కు లేదని



## కమిషనరేట్ పరిధిలో

# 116 పేకాట కేసులు

-11,47,000 స్వాధీనం

- 597 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైం, :** దీపావళి సందర్భంగా జిల్లాలో జోరుగా పేకాట సాగింది. పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధ, గురువారాల్లో మొత్తం 116 కేసులు నమోదయ్యాయి. ఆయా కేసుల్లో మొత్తం రూ.11,47,240 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్ డివిజన్ లో 53 కేసులు నమోదు చేసి 267 మందిని అరెస్టు చేశారు. రూ.5,03,570 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూర్ డివిజన్ లో 26 కేసులు నమోదు చేసి 138 మందిని అరెస్టు చేశారు. 2,85,570 నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే బోధన్ డివిజన్ లో 37 కేసుల్లో 192 మందిని అరెస్టు చేసి పట్టుబడిన వారి నుంచి 3,58,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఇన్ చార్జి సీపీ సింధుశర్మ ప్రకటనలో తెలిపారు. దీపావళి సందర్భంగా పేకాటను నియంత్రించేందుకు ప్రత్యేక నిఘా సారించి ప్రత్యేక టీములు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## తప్పిదాలకు తావులేకుండా పక్కాగా

# ఇంటింటి సర్వే

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఇళ్ల జాబితా రూపకల్పన ప్రక్రియ పరిశీలన



**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,నవంబర్ 01 :** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ,కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఆయా నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాల రూపకల్పన ప్రక్రియ శుక్రవారం ప్రారంభమవగా,జిల్లా పాలనాధికారి క్షేత్రస్థాయి సందర్శన జరిపి ఈ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు.బోధన్ మున్సిపల్ పట్టణంలోని రాకాసిపేట్ తో పాటు లంగ్డాపూర్ గ్రామంలో అధికారులు,సిబ్బంది ఇళ్ల జాబితా రూపకల్పన కోసం చేపడుతున్న చర్యలు, పాటిస్తున్న పద్ధతులను కలెక్టర్ పరిశీలన జరిపారు.ఇళ్లకు సర్వేకు

తప్పిదాలకు తావులేకుండా పక్కాగా

# ఇంటింటి సర్వే



సంబంధించిన స్టిక్కర్లను అతికిస్తూ, వాటిపై నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు.ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని,ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని,ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందని అన్నారు.నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని,ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ నెల 06 వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, తహసీల్దార్ విఠల్ తదితరులు ఉన్నారు.

# పేకాట స్థావరంపై దాడి పది మంది అరెస్ట్

## 1,14,550 నగదు స్వాధీనం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :** మోస్రా మండలంలోని ఓ పేకాట స్థావరంపై శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఓ రైస్ మిల్లులో పేకాడుతున్నట్లు సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది దాడి చేసి పది మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1,14,550 నగదు, పది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ అంజయ్య తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం వర్ని ఎస్ హెచ్ వోకు అప్పగించినట్లు పేర్కొన్నారు.



# ఇందిరమ్మ కమిటీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్






**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి** ఇందూర్ నగరం : కాంగ్రెస్ ప్రభుత్వం దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపడతాం అని ఇందిరమ్మ కమిటీలతో నిజమైన అర్హులైన గరిబోళ్ళని మోసం చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధ్వజమెత్తారు.గత %దీ=వా% పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణలో ముఖ్యంగా నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలో ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసి కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లకు తెర తెలిపిందని అన్నారు మార్పు కావాలని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు చూసి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్కటి కూడా దిక్కు లేదని ఇప్పుడు తెలంగాణలో నిజమైన అర్హులైన వారికీ కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఇళ్ళు పంచె కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెరాలేపడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో పేదోని సొంతింటి కల కలగానే మిగిలేలా చేస్తా అంటే చూస్తూ ఊరుకోమని నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండా ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తల పేర్లను ఎంపిక చేస్తాం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో మరో ఉద్యమాన్ని చూడాల్సి వస్తుందని %దీ=వా% పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతది అని హెచ్చరించారు ఇందిరమ్మ ఇండ్ల జాబితా ప్రజాక్షేత్రంలో నిజమైన అర్హులను ఎంపిక చేయాలని నియోజకవర్గనికి కాంగ్రెస్ ఇస్తానన్న 3500 ఇళ్లతో పాటు డబుల్ బెడ్ రూమ్ లను కూడా అర్హులైన వారికీ కేటాయించాలని డిమాండ్ చేసారు
లేని పక్షంలో అర్హులందరితో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నిజామాబాద్ నగరంలో భారీగా బంగారం అపహరణ

- 23 తులాల బంగారం చోరీ
- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసిపి, సీఐ
- డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం ద్వారా కేసు దర్యాప్తు





**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైం:**నిజామాబాద్ నగరంలోని న్యూ ఎన్జీవోస్ కాలనీ భారీ చోరీ జరిగింది. ఈ సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. సముద్రాల ఏల్లేశ్వరరావు అతని కుటుంబ సభ్యులు కలిసి దీపావళి పండుగ సందర్భంగా గత నెల 28 న వారి సొంత ఊరు అయినా ఖమ్మం జిల్లా కి వెళ్లి శుక్రవారం మధ్యాహ్నం తిరిగి వచ్చారు. సాయంత్రం అందజా ఐదు గంటలకి నిజామాబాద్ లో ని వాళ్ళ ఇంటికి వచ్చి చూడగా, ఇల్లు తాళం పగలగొట్టి ఉండి బీరువాలో నుండి ఎనిమిది తులాల వెండి, దాదాపుగా 23 తులాల బంగారు ఆభరణాలు ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించుకుని పోయినారు అని ఎల్లేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ ఎస్ హెచ్ ఓ యు మహేష్ కేసు నమోదు చేయాగా టౌన్ సర్కిల్ సిఐ దర్యాప్తు ప్రారంభించారు. ఘటన స్థలాన్ని నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి పరిశీలించారు. ఘటన స్థలంలో ఆనవాళ్ళ కోసం క్లూస్ టీమ్ రప్పించి డాగ్ స్క్వాడ్ ద్వారా పరిశీలన జరిపారు.

# సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా అవగాహన సదస్సు.



**బోధన్ ప్రతినిధి నవంబర్ 01(ప్రజాజ్యోతి ):**రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రోజున సమగ్ర ఇంటింటి సర్వే లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ వాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ రాబోయే ఇంటింటి సర్వే లో పంపిణి చేసే విధానం గూర్చి పాలు అంశాలు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వెంకటేష్ జాదవ్, సూపరడెంట్ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్,స్పెషల్ ఆఫీసర్స్ ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ విశ్వవిద్యాలయానికి త్వరలో ఇంజినీరింగ్ కళాశాల



- ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్ వెల్లడి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి** తెలంగాణ విశ్వవిద్యాలయానికి త్వరలో ఇంజినీరింగ్ కళాశాల మంజూరవుతుందని ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ భవన్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి సూత్రపాయంగా అంగీకరించారని పేర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఇప్పటికే సీఎంకు నివేదించారని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి పూర్తి సహాయం అందిస్తానని మాటిచ్చారన్నారు. ఇంజినీరింగ్ కళాశాలతో పాటు మరో బాలికల వసతి గృహం, కొత్త కోర్సులు, స్పోర్ట్స్ బోర్డు, ఆడిటోరియం ఏర్పాటయ్యే అవకాశం ఉందన్నారు. సమావేశంలో నాయకులు నిఖిల్, రెడ్డి, శివ, చింటూ, హరీశ్, శ్రవణ్, సృజన్, ధనుష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## డైట్, కాస్మటిక్ చార్జీల పెంపు పై హర్షం వ్యక్తం చేసిన

# బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచడాన్ని బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు నవాతే ప్రతాప్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. 2017 నుంచి ఇప్పటివరకు విద్యార్థుల కాస్మెటిక్, డైట్ చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని, విద్యార్థులకు కాస్మెటిక్, మెస్ ఛార్జీలు పెంచడంతో బీసీ సంఘం నుండి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతిగృహాలు, తెలంగాణ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని వసతిగృహాలు, అన్ని వసతి గృహాలకు డైట్, కాస్మొటిక్ ఛార్జీల పెంపును వెంటనే అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించే విధంగా అన్ని వసతి గృహాల్లో సక్రమంగా అమలు అయ్యే విధంగా కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుని విద్యార్థులకు మంచి ఆహారం అందించడంతో విద్యార్థులు అందరు ఆరోగ్యంగా ఉంటారని బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవతే ప్రతాప్ తెలిపారు



# భారత విప్లవోద్యమ పితామహుడు కామ్రేడ్ డీవీకే.



**బోధన్ ప్రతినిధి నవంబర్ 01(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని బోర్గం గ్రామంలో శుక్రవారం రోజున సిపిఐ మాస్ లైన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ డివి కృష్ణ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ మాస్ లైన్ నాయకులు నాగన్న, మరియు పార్వతి రాజేశ్వర్ మాట్లాడుతూ: సిపిఐ ఎంల్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డివి కృష్ణ విప్లవోద్యమ నిర్మాణం కోసం జీవితాంతం కృషి చేసిన మార్గదర్శడన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విప్లవోద్యమ ఎత్తుగడలు పోరాటాలని మార్చుకోవాల్సిన అవసరం ఉందని నిరూపించిన విప్లవ కార్యదీక్షకుడు అన్నారు. భారత విప్లవ ఉద్యమానికి గొప్ప విప్లవ సిద్ధాంతాన్ని అందించిన ఉద్యమ యోధుడని అన్నారు. భారతదేశంలో విప్లవోద్యమం పురోగమనానికి భారతదేశ పరిస్థితులను అధ్యయనం చేసి విప్లవ ఎత్తుగడలను అందించిన విప్లవ రణధీరుడు అని ఆయన పేర్కొన్నారు. కామ్రేడ్ డివికె విగ్రహ ఆవిష్కరణ నవంబర్ 09న ఆర్మూర్ లో ఉంది కాబట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విగ్ర ఆవిష్కరణను ముఖ్య అతిథిగా సిపిఐఎంల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు కెజి రామచంధర్ ఆవిష్కరించనున్నరని, సిపిఐఎంల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ప్రభాకర్, డివిజన్ కార్యదర్శి . దేవారం, డీవీకే కూతురు దివ్య, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి, టీయూసిఐ జిల్లా అధ్యక్షులు ముత్తన్న తో పాటు రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షులు వడ్డెన్న మండల కార్యదర్శి. షేక్ నసీర్. మిద్దె పెద్దలు మన్నే పోశెట్టి. ఎల్ గంగాధర్. సిద్ధ పోశెట్టి. సాకల సాయిలు. పశువుల సంతోష్. గొల్ల గంగన్న. ఐలన్న. గొల్ల రమేష్. హైదర్ ఖాన్. తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్తావరం పై దాడి.

**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గురువారం రోజున పక్క సమాచారం మేరకు పేకాట రాయుళ్లను వెంటాడి పట్టుకొని వారి వద్ద నుండి 3200 రూపాయలను స్వాధీనం చేసుకొని ఐదుగురి పై కేసు నమోదు చేసి 52 పేక ముక్కలను సీజ్ చేసినట్టు ఎస్ ఐ సాయన్న తెలిపారు.




# బోధన్ ఏటీసీ కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**బోధన్ రూరల్, ప్రజా జ్యోతి, నవంబర్ 01 :** జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ) నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు సూచించారు. బోధన్ లోని పట్టణ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఏటీసీ భవన సముదాయం నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు కేవలం బేస్ లెవెల్ వరకే నిర్మాణం పనులు జరగడాన్ని గమనించిన కలెక్టర్, పనుల్లో జాప్యంపై అధికారులను ప్రశ్నించారు. వర్షపు జలాలు నిలిచి ఉండడంతో పనులు చేపట్టలేకపోయామని, ఇకపై వేగంగా పనులు చేపట్టి వచ్చే ఫిబ్రవరి నాటికి పూర్తి చేస్తామని నిర్మాణ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఐ.టీ.సీలలో తరగతులు నేటి నుండి ప్రారంభం అయినందున భవన నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా, సొంత భవనాలు అందుబాటులోకి వచ్చే లోపు ప్రత్యామ్నాయంగా ఐ.టీ.ఐలలో ఏ.టీ.సీ తరగతులను నిర్వహించాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులకు శిక్షణకోసం కేటాయించబడిన యంత్రసామాగ్రి, ఇతరమెటీరియల్ పూర్తిస్థాయిలో వినియోగం అయ్యేలా చూడాలన్నారు. నాణ్యతతో యుద్ధప్రాతిపదికన భవన నిర్మాణ పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ విఠల్, వైస్ ప్రిన్సిపాల్ సరోజినీదేవి తదితరులు ఉన్నారు.

